క్లుప్తంగా

నేడు డక్కిలిలో నేదురుమల్లి ప్రచారం

డక్కిలి: వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ షోలు, ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి గురువారం తెలిపారు. దగ్గవోలు, కేబీపల్లి, కొత్తనాళ్లపాడు, పాతనాలపాడు, నాయుడుపాళెం చాకలపల్లి, లింగసముద్రం, సంగనపల్లిలో రోడ్ షో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వరాహమూర్తి అలంకరణలో రాములోరు



సూళ్లూరుపేట: పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వెలసిన సీతారాముల ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని వరాహమూర్తి అలంకారంతో దర్శన భాగ్యాన్ని కల్పించారు. గురువారం రాత్రి స్వామివారికి విశేషపూజలతో పాటు కేఎస్ కళానిలయం వారిచే సంగీత విభావరి కార్యక్రమం, కంచర్ల సులోచన వారిచే భక్తిగేయాల ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కండలేరులో 7.816 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం 7.816 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 270 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

టైప్‌రైటింగ్ పరీక్షలో విద్యార్థిని ప్రతిభ



షైనీ రోస్లీన్

సూళ్లూరుపేట: పట్టణంలోని వినోద్ టైప్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిని వైఏ షైనీ రోస్లీన్ అనే ఎనిమిదో తరగతి విద్యార్థిని మార్చి–2024లో నిర్వహించిన టైప్‌రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇన్‌స్టిట్యూట్ యజమాని శ్రీపతి రవీంద్రబాబు విద్యార్థినిని అభినందించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

వెంకటగిరి(సైదాపురం): మండలంలోని కుర్జాగుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రంగినేని వెంకటరమణయ్యానాయుడు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసి వైఎస్సార్‌సీపీ బీసీ నేత డాక్టర్ బొలిగర్ల మస్తాన్‌యాదవ్, వెంకటరమణయ్య నివాసం వద్దకు చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

చిల్లకూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు లోనుకాకుండా తమ ఓటును నిర్భయంగా వేయాలని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మోమిడి, వరగలి, లింగవరం, తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ గ్రామాలు, మత్స్యకార కాలనీల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలసి కవాతు నిర్వహించి అక్కడి ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిల్లకూరు ఎస్‌ఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలేకు ఘన నివాళి




గూడూరులో బీసీ నేతల నివాళి

గూడూరురూరల్: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలోని జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద గురువారం ఆయన జయంతి వేడుకల్లో భాగంగా బీసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాశిన భాస్కర్‌గౌడ్, శరత్‌యాదవ్, సీహెచ్ ప్రభాకర్, గొర్రిపాటి వెంకటేశ్వర్లు, దాసిరి క్రిష్ణ, జోగి శివయ్య, పామంజి మణి పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: రాపూరులో గురువారం జ్యోతీరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరత్నం, ఎంపీడీఓ గంగయ్య, పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, హరి పాల్గొన్నారు.



రాపూరులో నివాళులర్పిస్తున్న అధికారులు

ప్రేమకు ప్రతీక రంజాన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక రంజాన్ ప్రార్థనలు చేశారు. పరస్పరం ఆలింగనం చేసుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

- వేడుకగా ఈద్ ఉల్ ఫితర్
- కిటకిటలాడిన మసీదులు, ఈద్గాలు



మన్నారుపోలూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పూడి మసీదు వద్ద ప్రార్థనలు

ఓజిలి: మండలంలోని ఆర్మేనికంద్రిగ, కురుగుండ, ఓజిలి, నెమళ్లపుడి, రాజపాళెం గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వాకాడులో..

వాకాడు: మండలంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈద్గాలలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: వేణుంబాకం, డీవీ సత్రం, గొల్లపాళెం, కల్లూరు గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణీ, అన్నదానం చేశారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని జ్యోతిమహల్ సమీపం ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్ద ఖురాన్‌ను చదివి రంజాన్ విశిష్టతను వివరించారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక పెద్ద పీర్ల చావడి వద్దకు ఉదయం 9 గంటలకు ముస్లింలు చేరుకుని అక్కడి నుంచి సామూహికంగా పురవీధుల్లో ప్రార్థనలు చేసుకుంటూ ఈద్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సైదాపురంలో..

సైదాపురం: సైదాపురం, తురిమెర్ల, ఊటుకూరు, కలిచేడు, గిద్దలూరు, మర్లపూడి గ్రామాల్లోని ఈద్గాల వద్ద మత పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు దానం చేశారు.

కోటలో..

కోట: కోట, శ్యాంసుందరపురం, చిట్టేడు, విద్యానగర్, గోవిందపల్లి, కొత్తపాళెంలో మసీదులు, ఈద్గా మైదానాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిట్టేడులో నూతన ఈద్గాను మతపెద్ద నిజాముద్దీన్ ప్రారంభించారు. అనంతరం రంజాన్ ప్రార్థనలు చేశారు.

తడలో..

తడ: రంజాన్ పర్వదినం సందర్భంగా పూడి గ్రామంలోని మసీదు వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తమ సన్నిహితులకు స్వీట్లు, ఆహార పదార్థాలు అందజేశారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: కోటపోలూరు, మన్నారుపోలూరు, సూళ్లూరుపేట, షార్ ఉద్యోగ కాలనీలు, పెరిటిపాడులోని ముస్లింలు మన్నారుపోలూరులోని ఈద్గా వద్ద ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలు చేశారు. ఇమామ్ షబ్బీర్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: పట్టణంలోని జామియా మసీదు సమీపం ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామియా మసీదు మౌలానా అబూబక్కర్ ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా దర్గా వద్ద అమీర్‌షావాలి మసీదు మౌలానా అష్రాఫ్‌ఆలీ ఆధ్వర్యంలో, పాత బస్టాండు సమీపంలో నూర్ మసీదు వద్ద అక్కడి హాఫీజ్ హుసేన్ సాహెబ్ సామూహికంగా ఈద్–ఉల్ ఫితర్ నమాజు నిర్వహించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: చిల్లకూరు, పారిచెర్లవారిపాళెం, మోమిడి, చింతవరం, ఏరూరు, గుమ్మళ్లదిబ్బ, లింగవరం, ఉడతావారిపాళెం, కడివేడు, నాంచారమ్మపేటలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గూడూరులో..

గూడూరురూరల్: పట్టణంలోని జామియా మసీద్, నమాజు కట్ట వద్ద ఉన్న ఈద్గా, రెండవ పట్టణంలోని మసీదుల్లో ముస్లింలు రంజాన్ సందర్భంగ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కలువాయిలో..

కలువాయి: స్థానిక మజీద్ ఏ రెహ్మానియా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్‌రెడ్డి , సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, చల్లా భక్తవత్సలరెడ్డి, షేక్ జిలాని పాల్గొన్నారు.



ఓజిలిలో ప్రార్థనలు



వాకాడులో ముస్లింల ప్రార్థనలు



వేణుంబాకంలో ముస్లింల ప్రార్థనలు



వెంకటగిరిలో ప్రార్థనలు



రాపూరులో..



ఊటుకూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కోటలో ప్రార్థనలు



నాయుడుపేటలో ప్రార్థనలు



పారిచెర్లవారిపాలెంలో..



కలువాయిలో..

గెలిపిస్తే మరింత అభివృద్ధి



రోడ్‌షోలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



ఊట్లపల్లిలో రామ్‌కుమార్‌రెడ్డి ప్రార్థనలు

–ముమ్మరంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రచారం

బాలాయపల్లి (డక్కిలి): వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిద్ధాగుంట, తాళ్లపల్లి, పాపిరెడ్డిపల్లి, ఊట్లపల్లి, నిడిగల్లు, గాజులపల్లి, కాలగంద, కాట్రగుంట, అరిగేపల్లి, తిక్కవరం కయ్యూరు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయన రోడ్‌షో నిర్వహించారు. నేదురుమల్లికి నేతలు, అభిమానులు, గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పని చేస్తోందన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బాబి చౌదిరి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి దేవికాచౌదరి, తిరుపతి జిల్లా మహిళా అధికార ప్రతినిధి కె.రామతులసి, జయంపు ఎంపీటీసీ ఎంసుజాత, వైఎస్సార్‌సీపీ నేతలు వెందోటి మధుసూదన్‌రెడ్డి, రాజారెడ్డి, ఆర్ వెంకట్రష్ణమనాయుడు, ఎస్ సురేష్, ఎం.వెంకటేశ్వర్లు, రవీంద్ర, రామయ్య, గురుస్వామి, నీలకంఠ, గోపాల్‌యాదవ్, రామ్మూర్తి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఊట్లపల్లికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి రంజాన్ సందర్భంగా మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం!



రాఘవాపురంలో మేరిగ మురళీధర్‌తో పార్టీ శ్రేణులు

–ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

కోట: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుందామని ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను కూడా గెలిపించాలని కోరారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి రాఘవాపురం, కేసవరం, మద్దాలి, చిట్టేడు, ఊనుగుంటపాళెం, తిన్నెలపూడి, కొక్కుపాడు, దొరువుకట్ట, కర్లపూడి గ్రామాల్లో పర్యటించారు. రాఘవాపురంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమైక్యంగా ముందుకు సాగుతున్నాయన్నారు. పేదవాడైన పాశం సునీల్‌ను ఎమ్మెల్యేను చేసింది జగనన్న అన్నారు. కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసి టీడీపీలోకి వెళ్లాడన్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో పలువురు ముస్లింలను కలుసుకున్న మేరిగ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సీఈసీ సభ్యుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ కోటయ్య, గురుస్వామి, ప్రసాద్, రాధక్రిష్ణారెడ్డి, ప్రసాద్‌గౌడ్, సాయిక్రిష్ణారెడ్డి, నాగూర్‌రెడ్డి,రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



రంజాన్ ప్రార్థనల్లో మేరిగ మురళీధర్

ముస్లింలకు అన్నివిధాలుగా అండ

గూడూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అన్నివిధాలుగా అండగా ఉందని వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని నమాజ్ కట్ట వద్ద ఉన్న ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ



బంగారుపేటలో నేతల ప్రచారం



14వ వార్డులో ప్రచారం చేస్తున్న నేతలు



పాపమాంబపురం గ్రామంలో నేతల ప్రచారం

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 2వ వార్డు బంగారుపేటలో ఆ వార్డు కౌన్సిలర్ తూపాటి సుజాత, చెంచయ్య, 14వ వార్డులో కౌన్సిలర్ ఆరి శంకరయ్య ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రంగరాజు, ప్రసాద్, సజ్జా చిన్నయ్య, వెంకటరత్నంరాజు, రమణమ్మ, శ్రీనివాసులు, నారాయణ, గోపాల్‌రాజు పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలోని వెరుబొట్లపల్లిలో గురువారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పంగా పెంచల నరసారెడ్డి పాల్గొన్నారు. అమ్మపాళెం, పాపమాంబపురం గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సదానందరెడ్డి, సుబ్బరామయ్య, నరసింహులు, ధనంజయ్య, రామకృష్ణయ్య, భాస్కర్, రాజారెడ్డి, సాయి మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాజేశ్వరరెడ్డి, పుల్లయ్య, తిరుపాల్‌రెడ్డి, దొరస్వామి, రాజా, గున్నారెడ్డి పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండలంలోని లింగన్నపాళెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా ఉండి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, నేతలు ముద్దలూరు సుబ్బరాజు, గాదిరాజు శ్రీనివాసులు, సంజీవులు, సుబ్రహ్మణ్యం, వెంకటరాజు, కీర్తిపతి సంజీవులు, అద్దెపల్లి చంద్రరాజు, కార్తిపాటి భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను నెరవేరుస్తున్న జగన్

–ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేటటౌన్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుల ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేడు నిజం చేస్తున్నారని, ప్రతిఒక్కరూ సీఎంకు బాసటగా నిలవాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే పట్టణంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన జ్యోతిరావుపూలే సేవలను కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, నేతలు కలికి మాధవ రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున రెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, అన్నమేటి చంద్రారెడ్డి, కావేరిపాకం ఆశోక్ కుమార్, ఎన్‌సీఆర్, చేవూరు చెంగయ్య, నల్లారి ప్రకాశం, పార్టీ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, రాయపు శేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన బాలాయపల్లి నేతలు



నేదురుమల్లిని సన్మానిస్తున్న నేతలు

వెంకటగిరిరూరల్: వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బాలాయపల్లికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం వెంకటగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, జయంపు ఎంపీటీసీ సభ్యురాలు ముంగర సుజాత, నేతలు నరేంద్రయాదవ్, గుమ్మారెడ్డి, గౌతమ్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, రఘు, రాజేష్, నవీన్‌రెడ్డి, శివశంకర్, సాయి, కార్తీక్, ప్రసాద్‌రెడ్డి, వీరరాఘవులు పాల్గొన్నారు.